# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 4 జూన్ 2024

పేజీలు : 8


# అనిశాకు చిక్కిన అవినీతి ఉద్యోగి

## పరిశ్రమల శాఖ ఏ.డీ.ఇ వెంకట నర్సిరెడ్డి



అనిషాకు చిక్కిన ఇండస్ట్రియల్ ఏడి వెంకట నర్సిరెడ్డి

★ లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫోన్ చేయండి

★ ఏసీబీ డిఎస్పీ ఎపి. ఆనంద్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 03)ః మేడ్చల్ జిల్లా పరిశ్రమల శాఖ ఏ.డీ.ఇ కె. వెంకట నర్సిరెడ్డి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కి పట్టుబడ్డారు. మంగళవారం అవినీతి నిరోధక శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం... కూకట్ పల్లి ఎల్లమ్మ బండకు చెందిన కేతావత్ రమేష్ నుంచి రూ.45,000 లంచం తీసుకుంటూ, (రూ. 53,00,000లకు కొనుగోలు చేసిన టిప్పర్ వాహనాన్ని తనిఖీ చేసేందుకు ) రంగారెడ్డి సెంట్రల్ జోన్ ఏసీబీకి పట్టుబడ్డట్టు డి.ఎస్.పి ఏపీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. మిగతా 3లో

# కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం
- పాసులు ఉన్నవారికే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతి
- మొత్తం 2877బూత్‌లు, 265టేబుల్స్, 175రౌండ్లు
- కౌంటింగ్ కోసం మూడంచల భద్రత



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 3) ःచేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను అబ్జర్వర్ రాజేందర్ కటారియా, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లకు నేడు చేవెళ్లలోని బండారి శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. మిగతా 2లో

# నాటి ముఖ్యమంత్రి చేసిన ఉద్యమ ఫలమే నేటి తెలంగాణ

- తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సత్కారం
- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆగం కావొద్దు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 03): నాటి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు చేసిన ఉద్యమ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని మాజీ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహే శ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సి పల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ చందన చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని మిగతా 2లో

# కూలీల బోనస్ పక్కదారి...

★ వికారాబాద్ ఫారెస్టు కార్యాలయంలో రాజ్యమేలుతున్న అవినీతి అధికారులు..!

★ తునికాకు కూలీల బోనస్‌ను తన అనుచరుల అకౌంట్‌కు బదిలీ

★ అవినీతి ఆరోపణలపై విచారాణ చేపట్టిన విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్

★ దీనికి ప్రధాన సూత్రధారి రేంజ్ ఆఫీసర్ అంటూ ఆరోపణలు..!



జిల్లా ఫారెస్టు కార్యాలయం



విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 03)ః ఎట్టకేలకు వికారాబాద్ ఫారెస్టు కార్యాలయంలో ఉన్న అవినీతి అధికారులు చిక్కులో పడ్డారు. ఆ కార్యాలయంలో ఎన్నో ఏళ్లుగా అవినీతికి పాల్పడుతున్న అధికారులకు తెర పడినట్లు తెలుస్తుంది. వివరాలలోకి వెళితే... మిగతా 5లో

# లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి

★ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 03)ః మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో పోలైన ఓట్లు లెక్కించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ గౌతం ఎఆర్వోలతో ఇప్పటికే పలు దఫాలుగా సమీక్ష నిర్వహించారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రాచకొండ కమిషనర్ సీపీ తరుణ్ జోషితో కలిసి భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయన పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో అదనపు టేబుళ్లు వేసి ఓట్ల లెక్కింపు చేయనున్నారు.

**ఈవీఎంలలో నిక్షిప్తమైన నేతల జాతకాలు:**

ఇవిఎం లలో నిక్షిప్తమైన నేతల జాతకాలు నేడు ఓట్ల లెక్కింపులో బయటపడనున్నాయి. ఈ మేరకు ఓట్ల లెక్కింపునకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. స్ట్రాంగ్ రూంలను భారీ భద్రత మధ్య, బరిలో ఉన్న అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరవనున్నారు. ఆ తర్వాత అందులో ఉన్న కంట్రోల్ యూనిట్లను కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకొస్తారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ఓట్ల లెక్కింపు మొత్తం మూడు చోట్ల నిర్వహించనున్నారు. మిగతా 3లో

# కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి





**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గంలో 537బూత్‌లకు 28టేబుల్స్, 20రౌండ్లు, రాజేంద్రగనర్ నియోజకవర్గంలో 543బూత్‌లకు 28టేబుల్స్, 20రౌండ్లు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 633బూత్‌లకు 28టేబుల్స్, 23రౌండ్లు, చేవెళ్ల నియోజకవర్గంలో 298బూత్‌లకు 14టేబుల్స్, 22రౌండ్లు, పరిగి నియోజకవర్గంలో 305బూత్‌లకు 14టేబుల్స్, 22రౌండ్లు, వికారాబాద్ నియోజకవర్గంలో 284బూత్‌లకు 14టేబుల్స్, 21రౌండ్లు, తాండూర్ నియోజకవర్గంలో 277బూత్‌లకు 14టేబుల్స్, 20రౌండ్లు మొత్తం 2877బూత్‌లు, 265టేబుల్స్, 175రౌండ్లు ఉంటాయని తెలిపారు. ఈవీఎంల కౌంటింగ్ సంబంధించిన ప్రతి టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారని, మైక్రో అబ్జర్వర్‌తో కలిసి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రౌండ్ ప్రకారం రిజల్ట్ నమోదు చేస్తారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరికి డ్యూటీ పాస్‌లు ఇచ్చామని, ప్రతి ఒక టేబుల్‌కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని తెలిపారు. ఏజెంట్లకు కూడా పాస్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. పాస్‌లున్న వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఏజెంట్లు 6గంటల లోపు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 8గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మీడియా సిబ్బందికి ప్రత్యేక గ్యాలరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కౌంటింగ్ కోసం మూడెంచల భద్రత

చేవెళ్లలోని బండారి శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కోసం మూడెంచల భద్రత ఏర్పాటు చేశామని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. 7మంది ఏసీపీలు, 16మంది సీఐలు, 41మంది ఎస్సైలు, 80ఏఎస్సైలు, 250 కానిస్టేబుల్, 40మంది మహిళా కానిస్టేబుళ్లు, 500మంది సివిల్ పోలీసులు, 150మంది సాయుధ బలగాలు, 28మంది సీఆర్పీఎఫ్ పోలీసులచే బందోబస్తు ఉంటుందన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూం వద్ద భద్రత సిబ్బందితో గట్టి బందోబస్తు చేపట్టినట్లు చెప్పారు. పాసులు లేకుండా ఎవరికి అనుమతి లేదన్నారు. ఏజెంట్లకు, అధికారులకు ఆరు చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చేవెళ్ల నుంచి శంకర్‌పల్లి వెళ్లే భారీ వాహనాలకు మాత్రమే అనుమతి ఉందని, ఇతర వాహనదారులు ఎన్కేపల్లి వయా ఊరెళ్ల మీదుగా వెళ్లాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ విజయ్‌కుమార్, ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ లక్ష్మారెడ్డి, ఎస్సైలు వీరబ్రహ్మం, ప్రదీప్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నాటి ముఖ్యమంత్రి చేసిన ఉద్యమ ఫలమే నేటి తెలంగాణ



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమకారులు చేసిన సేవలు మరువలేనివి కాబట్టి వారిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఈరోజు అనుభవిస్తున్న తెలంగాణ నాటి ముఖ్యమంత్రి పోరాట ఫలితం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కృషి చేశారని, శ్రమ పట్టుదల ఉద్యమకారుల ప్రాణత్యాగమే నేటి తెలంగాణ అని పేర్కొన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆగం కావద్దు అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదల క్రషి 10 సంవత్సరాల కాలం ప్రకారం తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ఏకతాటిపై తీసుకువచ్చి అభివృద్ధి సాధించిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందని ఎమ్మెల్యే సబిత అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యంతో వర్ధిల్లాలని మళ్లీ కేసిఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం లోని ఉద్యమకారులని ఈ వేదిక ద్వారా మాజీ మంత్రి చేతుల మీదగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, సాయిచంద్ భార్య రజిని, నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాళ్లు పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్,బడంగ్పేట్ బి ఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, మీర్పేట్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ల కార్పొరేటర్లు ఏనుగు రామ్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, భూపేష్ గౌడ్, శీను నాయక్, కార్యకర్తలు ఉద్యమకారులు యువకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయ నిర్మాణానికి 5 లక్షలు విరాళం



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 03): డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి ఐదు లక్షలు విరాళం అందించారు. సోమవారం దేవాలయ కమిటీ చైర్మన్ వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. డిసిసి చైర్మన్ కుటుంబానికి దేవాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన భార్య కొత్త కురుమ కళమ్మ తుర్కయంజాల్ సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన కుటుంబం ఇప్పటికీ రాజకీయాల్లోని కొనసాగుతున్నారు. అందరికీ సుపరిచితుడుగా దేవాలయాలకు. నిరుపేదలకు ఆర్థిక సాయం చేయడంలో గొప్ప మనసున్న నాయకుడని చెప్పుకుంటారు. లక్ష్మీ నరసింహ స్వామి వారు వారి కుటుంబాన్ని ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. దేవాలయ అభివృద్ధికి దాతలు పెద్ద ఎత్తున సహకరించాలని దాతలను కోరుతున్నారు.

## రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలి

- సిపిఎం మండల కమిటీ సభ్యుడు పిరాటి వెంకటయ్య
- గ్రామపంచాయతీ సెక్రటరీకి వినతి పత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 03): రోడ్ల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం అనంతరం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో అకాల భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారింది. సిపిఎం పార్టీ గ్రామ శాఖ బృందం గ్రామంలో పర్యటించారు. రోడ్లన్నీ డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్ రెడ్డి కి గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వర్షాలు రావడం వల్ల నడిచి వెళ్లేందుకు కూడా వీలులేని పరిస్థితి ఉందన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వీధిలైట్లు సరిగా రావడం లేదని సెక్రెటరీ దృష్టికి తీసుకొచ్చారు. సెక్రటరీ స్పందించి గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించుటట్లు హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు సిహెచ్ సత్యం. గిరి ప్రభాకర్. బండి సత్తయ్య. మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కటకటాల పాలే...

ఎస్సై బలరాం నాయక్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 3 )ఆమనగల్లు పట్టణంతోపాటు. మండలంలో ఎవరైనా ఫెర్టిలైజర్ డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మిన విత్తనాల కొరత సృష్టించిన చట్ట ప్రకారం పిడికేసులను నమోదు చేస్తామని ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్, ఏవో అరుణకుమారి డిప్యూటీ తాసిల్దార్ వినోద్ కుమారులు హెచ్చరించారు. సోమవారం ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి గేట్, మూర్తుజాపల్లి గేట్, జంగారెడ్డి పల్లి గ్రామాలలో ఉన్న అధీకృత ఫెర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను ఆమనగల్లు మండల మల్టీ డిసిప్లినరీ టీం అధికారులు తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా ఆయా షాపుల్లో విత్తన ఎరువుల పురుగుమందుల నిల్వలకు సంబంధించిన బిల్లులు తనిఖీ చేశారు. రైతులకు ఇచ్చిన బిల్లులను తనిఖీ చేసి వారికి పలు సూచనలు సలహాలు అందించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు అమ్మిన లేదా కృత్రిమ కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ షాప్ దుకాణాల యజమానులు ఉన్నారు.

## నువ్వులపై తెలంగాణ రాష్ట్ర గీతం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో అతి అరుదైన మైక్రో కళాకారు డు ప్రదీప్ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని 140 నువ్వులపై రాసి అబ్బురపరిచాడు. ఈ అరుదైన కళాకారుడు గత 12 ఏళ్లుగా ఈ మైక్రో కళాకారుడిగా ఎన్నో అద్భుతలను చేసినా ప్రభుత్వం గుర్తించలేదని గతంలో లో రేవంతన్న రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షునిగా ప్రకటించిన నేపథ్యం లో రేవంత రెడ్డి ఫోటో ను కూడా రాయి ఆకుపై చిత్రించడం జరిగిందనారు. ఇలాంటి అరుదైన కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహించి ఆదుకోవలసిన అవసరం ఉంది. ప్రదీప్ గతంలో కూడా ఆవాలపై చిన్న చిన్న వస్తువులపై ఎన్నో విచిత్రాలను చిత్రించి ఆశ్చర్యపరిచారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అందెశ్రీ రచించిన జయ, జయ హే తెలంగాణ గీతాన్ని కొన్ని మార్పులు చేయించి ప్రముఖ సంగీత దర్శకులు ఎమ్. ఎమ్. కీరావాణి సంగీతం సమాకూర్చిన గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం గా ప్రభుత్వం ప్రకటించాగా ఆగీతాన్ని నువ్వులపై రాసి ఆశ్చర్యనికి గురించేశారు.

## ఇబ్రహీంపట్నం కిరాణం షాప్‌లో దొంగతనం

### రూ.5 లక్షల నగదు, తులం బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 03) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ కిరాణ షాప్ తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మారయ్య తెలిపిన వివరాల ప్రకారం. శనివారం రాత్రి 9.గంటల సమయంలో షాప్ కు తాళం వేసి, చంపాపేట్ కు వెళ్లి తిరిగి సోమవారం ఉదయం 8.30 గంటలకు పాప్ కి వచ్చాడు. షాప్ లోకి వచ్చి చూసేసరికి షాప్ లోని వెనుకవైపు ఉండే డోర్ ఓపెన్ చేసి ఉండటాన్ని గమనించి, షాప్ లోకి వెళ్లి కౌంటర్ లో పెట్టిన రూ. 5 లక్షల రూపాయల నగదు, ఒక తులం బంగారు నాణెం కనిపించకపోవడంతో ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సూర్య



# లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి...

**జిల్లాలోని హలీలీ మేరీ కాలేజీలో..**

**ఐదు అసెంబ్లీల ఓట్ల లెక్కింపు:**

కీసరలోని హోలిమేరీ కాలేజీ, సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం, బేగంపేటలోని వెస్లీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ లైన కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాలకు చెందిన ఓట్ల లెక్కింపును హోలీమేరీ కాలేజీలో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపును వెస్లీ కళాశాలలో, ఎల్బీనగర్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపును సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో లెక్కించనున్నారు.

**తొలుత పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు:**

ఆయా కేంద్రాల వద్ద అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఓట్ల లెక్కింపును పర్యవేక్షించనున్నారు. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం మొత్తానికి రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పర్యవేక్షించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియలో మొదట పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు జరుగుతుంది. హోలీమేరీ కళాశాలలో 20 టేబుళ్లు వేసి పోస్టల్ బ్యాలెట్‌లను




లెక్కించనున్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో లెక్కింపు ప్రక్రియ ఆలస్యమవుతుందనే ఉద్దేశంతో ఎక్కువ టేబుళ్లు వేయాలని అధికారులు నిర్ణయించారు. మల్కాజిగిరి లోక్‌సభ పరిధిలో కుత్బుల్లాపూర్‌లో అధికంగా 592, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 591 పోలింగ్ స్టేషన్లు ఉండటం వల్ల 28 టేబుళ్లు వేయాలని నిర్ణయం తీసుకున్నారు. మల్కాజిగిరి, కూకట్‌పల్లిలో 20 టేబుళ్ల ద్వారా లెక్కించనున్నారు. కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు మొత్తం 21 రౌండ్లలో పూర్తి కానుంది. ఎల్బీనగర్‌లోనూ 571 పోలింగ్ స్టేషన్ల ఉండటం వల్ల 28 టేబుళ్ల ద్వారా లెక్కించనున్నారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 232 పోలింగ్ స్టేషన్లుండటం వల్ల ఒక్కో రౌండ్‌లో 14 టేబుళ్లు వేసి లెక్కిస్తారు.


కౌటింగ్ సెంటర్

మధ్యాహ్నం 2 గంటల వరకు దాదాపు మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి సంబధించిన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంది. అలాగే కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నిక కౌంటింగ్ సైతం వెస్లీ కళాశాలలో 4వ తేదీనే జరగనుంది.

**ఓట్ల లెక్కింపు సమయంలో గట్టి బందోబస్తు:**

మరోవైపు కౌంటింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించనున్నారు. మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతి లేదు. కౌంటింగ్ హాల్లో ప్రతి టేబుల్ వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఉంచారు. అన్ని రౌండ్‌ల లెక్కింపు ప్రక్రియ ముగిశాక ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారిని విజేతలుగా ప్రకటించనున్నారు.

# అనిషాకు చిక్కిన అవినీతి ఉద్యోగి

## పరిశ్రమల శాఖ ఏ.డీ.ఇ వెంకట నర్సిరెడ్డి

మొదటిపేజీ తరువాయి...


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ ఏపీ. ఆనంద్ కుమార్



తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం ఫర్ రాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత ఎంటర్‌ప్రెన్యూర్స్ ఇన్సెంటివ్ స్కీమ్ కింద ప్రోత్సాహకం మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించడానికి సదరు అధికారి తన పబ్లిక్ డ్యూటీని సరికాని విధంగా నిర్వర్తించాడని ఏసీబీ అధికారి ఆనంద్ కుమార్ వెల్లడించారు. అలాగే, సదరు అధికారి డైరీ నుండి లంచం మొతాన్ని రికవరీ చేసుకున్నట్టు కూడా వారు వెల్లడించారు. డైరీ సంప్రదింపు భాగం రసాయన పరీక్షలో పాజిటివ్ వచ్చినందున జిల్లా పరిశ్రమల కేంద్రం ఏ.డీ.ఇ కె.వెంకట నర్సిరెడ్డిని మేడ్చల్ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి అరెస్టు చేసి, కోర్టులో హాజరు పర్చినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేసినట్టయితే ఫోన్ నంబర్: **1064** కి కాల్ చేయవచ్చని అవినీతి నిరోధక శాఖ రంగా రెడ్డి సెంట్రల్ జోన్ డిఎస్పీ ఏపీ. ఆనంద్ కుమార్ సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతమైన విద్యను అందిస్తాం

- ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ
- మండల విద్యాధికారి అభిబ్ అహ్మద్



నూతన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ అభిబ్ హమ్మద్

కుల్కచర్లమేజర్ న్యూస్ (జూన్ 03)ః ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యతమైన మంచివిద్యను అందిస్తామనిపాఠశాలల ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని మండల విద్యాధికారి అభిబ్ హమ్మద్ తెలిపారు. మండల కేంద్రంలోని యంఈవో కార్యాలయంలోఆయన నూతనపాఠ్యపుస్తకలను పంపిణీ చేస్తూఆయన మాట్లాడుతూ మండలంలో69 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో 5318విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారని వారందరికీ 24000నూతన పాఠ్యపుస్తకాలను 28000నోటు బుక్కులను పంపిణీ చేస్తున్నామని నూతన స్కూల్ డ్రెస్ లనుకూడా పంపిణీ చేస్తామనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన ప్రజా రవాణ

## కల్పించడం అభినందనీయం : ఎంపీటీసీ బొడ్డు వినోద నాగార్జున


బస్సు సేవలను ప్రారంభిస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 03) : ప్రజలకు మెరుగైన ప్రజా రవాణ వ్యవస్థ కల్పించడంలో ఆర్‌టీసీ కృషి అభినందనీయమని ఎంపీటీసీ బొడ్డు వినోద నాగార్జున అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో చెంగిచెర్ల డిపో నుండి పునరుద్ధరించిన 4ఆర్‌టీసీ బస్సు సేవలను చెంగిచెర్ల డిపో మేనేజర్ కవితతో కలసి ఎంపీటీసీ వినోద నాగార్జున సోమవారం బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని చిరు వ్యాపారులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు నగరానికి రాకపోకలు సాగించడానికి సరైన రవాణ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోన్నారని, తమ వినతితో స్పందించిన డిపో మేనేజర్ కవిత గ్రామానికి నిత్యం నాలుగు బస్సులు, రోజుకు 20కి పైగా ట్రిప్పులు రాకపోకలు సాగించనున్నాయని గుర్తు చేశారు. ప్రజా రవాణ పునరుద్దరించడంతో గ్రామంలోని మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం అందుబాటులోకి రానుండడం హర్షనీయమని ఆమె అన్నారు. ఈ మేరకు డిపో మేనేజర్ కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పెద్దలు పల్లె బాబురావు, తరణి మహేంద్ర చారీ, మాజీ వార్డు సభ్యులు దయ్యాల అంజనేయులు, జువ్వ స్వామి, గుమ్మడివెల్లి భాస్కర్, ఆర్టీసీ బోర్డు మెంబర్ కప్పరి శ్రీనివాస్, నాయకులు కుర్రి మహేందర్, కప్పరి భాస్కర్, మాటూరి రవి కుమార్, వంశీ యాదవ్, సరస్వతి, యాదగిరి, చిన్న అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని వందేళ్ల అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది

## ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి

ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 03): పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని వందేళ్ల అభివృద్ధి చేసి చూపించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబరాల్లో భాగంగా సోమవారం ఘట్కేసర్ అంబేద్కర్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించగా, బిఆర్ఎస్ పార్టీ జెండాను మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన కెసిఆర్, దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణను తీర్చిదిద్దారని గుర్తు చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు నెలల్లోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బండారి ఆంజనేయులు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల హరి శంకర్ ముదిరాజ్, సహకార




బ్యాంకు డైరెక్టర్ ధర్మరెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ సహకార బ్యాంకు చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు అండాలు, మైనారిటీ నాయకులు అన్ను, బీఆర్ఎస్ నాయకులు కృప గారు, సారా మురళి, రాజు, పల్లె విజయ్, ఖలీల్, షాషా భాయ్, శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 03)ః రాష్ట్ర ప్రభుత్వం ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలని దర్మసమాజ్‌పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్‌మహారాజ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆ పార్టీ నాయకులు ఏఓ అమరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కోకన్వీనర్స్ వెంకటేష్, మల్లికార్జున్, ధర్మ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు క్రిష్ణ మహారాజ్, ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్లు వెంకటేష్ మహారాజ్, బాలు మహారాజ్, రాజరావ్ మహారాజ్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి కోసం మహిళల నిరీక్షణ

★ ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతినెలా రూ.2,500 ఇస్తామని హామీ
★ మార్గదర్శకాలను సిద్ధం చేయని ప్రభుత్వం
★ త్వరగా అమలు చేయాలని కోరుతున్న అతివలు




మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 03) : అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ. 2,500లు చొప్పున ఆర్థిక సాయం అందించడానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని రేవంత్ రెడ్డి సర్కారు ఇంకా పచ్చజెండా ఊపలేదు. ఫలితంగా ఈ పథకం కింద సాయం కోసం ఎంతో మంది మహిళలు నిరీక్షిస్తున్నారు. ప్రధానంగా ఆసరా పథకం కింద పింఛన్ అందుకోలేని మహిళలు తమకు మహాలక్ష్మి సాయం కొండంత అండగా ఉంటుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెలా ఆర్థిక సాయం అందించడం ఒకటి. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరు గ్యారంటీల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 53,196 కోట్లను కేటాయించింది. ఆసరా పింఛన్లను అందుకోలేని మహిళలు మహాలక్ష్మి సాయం ద్వారా లబ్ది పొందవచ్చని భావిస్తున్నారు. ఇప్పటి వరకు మార్గదర్శకాలను రూపొందించకపోవడంతో మహాలక్ష్మి సాయం ఎంత మందికి వస్తుంది, ఎవరు అర్హులనే విషయం తేలుతుంది. అసలు మహాలక్ష్మి పథకం అమలు చేస్తారా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి సర్వే జరపకపోవడం, అర్హుల ఎంపికకు చర్యలు తీసుకోకపోవడంతో పథకం అమలుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. పార్లమెంటు ఎన్నికల తంతు ఎలాగూ ముగిసిపోయింది. మరో వారం రోజుల్లో కోడ్ ఎత్తివేసే అవకాశం ఉంది. ఇప్పటికైనా మహాలక్ష్మి సాయంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఎన్కెపల్లి గ్రామస్తుల ధర్నా



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 3) :చేవెళ్ల మండలం ఎన్కేపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, విద్యుత్ అధికారులకు సమస్యను పలుమార్లు విన్నవించిన పరిష్కరించడం లేదని సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన, ధర్నా చేపట్టారు. చిన్నపాటి చినుకు, గాలివాన వస్తే కరెంట్ పోతుందని, రాత్రివేళల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. చిన్నపిల్లలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారని తెలిపారు. విద్యుత్ సమస్యపై విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. సమస్యపై ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదని మండిపడ్డారు. విద్యుత్ అధికారులు కరెంట్ సమస్యపై పరిష్కారం చూపకపోతే సబ్‌స్టేషన్ వద్ద దీక్ష చేపడుతామని హెచ్చరించారు.

## తమ్ముడు తప్పిపోయాడని పోలీసులకు అన్న ఫిర్యాదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): హైద్రాబాద్ సంతోష్‌నగర్ చుట్టుపక్కల హోటల్లలో సుమారు 8యేండ్లు వంటమాస్టర్‌గా పనిచేస్తూ 2021 కరోనా సెకండ్ వేవ్ సమయం నుండి స్వగ్రామంలో గడిపిన మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన 32యేండ్ల వయసు కలిగిన పాలకూర్ల శ్రీశైలం అనే వ్యక్తి పనినిమిత్తం ఆదిలాబాద్ వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పివెళ్ళి ఇప్పటివరకు తిరిగి రాలేదని అతని అన్న పాలకూర్ల నిరంజన్‌గౌడ్ సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా మని, కనిపించకుండ పోయిన పాలకూర్ల పాలకూర్ల శ్రీశైలం ఎత్తు 5.6 అడుగులు, ఛామనచాయ రంగు ఉంటాడని, ఇతని గురించి ఆచూకి తెలిసినవారు 8712662365 నంబర్‌కు గాని, మాడ్గుల సబ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ 8712662385 నంబర్‌కు గాని సమాచారం ఇవ్వాలని సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు.

# కందుకూరు రెస్టారెంట్లలో బిర్యానీ తింటున్నారా జర జాగ్రత్త

▶▶ బిర్యానిలో ఈగలు, పురుగులు ఉంటాయి చూసుకొని తినండి

▶▶ పరిశుభ్రత, ప్రమాణాలు పాటించని నిర్వాహకులు ▶▶ పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు


గతంలో బిర్యానీలో వచ్చిన ఈగలు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 03): గత కొంత కాలంగా ఎక్కడ పడితే అక్కడ బిర్యాని సెంటర్లు, టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. వాటిలో పరిశుభ్రత పాటించ కపోవడం నాణ్యత ప్రమాణాలు లేకపోవడంతో నిర్వహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట బిర్యానిలలో ఈగలు, దోమలు, పురుగుల కథనాలు వెలుగులోకి వస్తున్నాయి. కందుకూరు మండల కేంద్రంలో వెలసిన బిర్యాని సెంటర్లు, రెస్టారెంట్ల పేరుతో వెలసిన హోటల్లలో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో కల్తీ, నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారు. ఈగలు, దోమలు, చీమలు, పురుగుల వద్ద ఆహారం ఎన్నో సార్లు భోజన ప్రియులకు వచ్చిన నిర్వహకులు అప్పటి సమయం వరకు క్షమాపణతో సరిపెట్టుకుని తర్వాత యథా ప్రజా తథా భోజనం అన్నట్లు కొనసాగిస్తున్నారు. నాణ్యతలేని వంట వస్తువులు వాడుతూ, మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిడ్జిల్లో పెట్టి మరుసటి రోజు కస్టమర్లకు అందిస్తున్నారు.ఇటీవల కల్తీ ఆహారంలో ప్రజలకు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రుల పాలైన సంఘటనలు ఎన్నో జరిగాయి. ఇంత జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ, సంబంధిత అధికారులు హోటల్లు, టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత, ప్రమాణాలు పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


బిర్యానీ సెంటర్ ఫైల్ ఫోటో

# భారీ వర్షాలతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 03): మాడ్గుల మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షాలతో ఇండ్లు, పంటలు నష్టపోయిన బాధితుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ కోరారు. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి నిరుపేద కుటుంబీకుల రేకుల ఇండ్ల, పశువుల షెడ్ల పైకప్పు రేకులు ధ్వంసమయ్యాయని, అంతేగాకుండా పేద, మధ్యతర గతివర్గాల రైతుల వ్యవసాయభూముల్లో సుమారు 60కి పైగా విద్యుత్ స్థంభాలు నేలకొరిగి రైతులు, సామాన్య ప్రజలు ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం జర్పులతాండలో సోమవారం మాజీ ఎంపిపి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గంట కాలం పాటు కురిసిన భారీ వర్షంతో పెద్దపాటి వృక్షాలు సైతం నేలకూలి మండలంలోని వివిధ గ్రామాల రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయని, గతంలో ఎప్పుడు లేనివిధంగా కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన బాధిత కుటుంబాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన కోరారు.



# బీజేఎంసీలో మాన్సూన్ జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించిన కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 03) : రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త వహించి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రీ మాన్సూన్, మాన్సూన్, పోస్ట్ మాన్సూన్‌లో చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎక్కడెక్కడ సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నాయో గుర్తించి ఆ ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాల తీవ్రతను బట్టి సిబ్బంది పకడ్బందీగా పని చేసి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పుడు ఎవరూ ఫోన్ చేసినా తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. ఈ ఒకార్యక్రమంలో మేనేజర్ వి.వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈ రాజ్‌కుమార్, ఆర్ఓ మంజులత, ఎస్సై నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేఎంసీ గంధంగూడలో భారీ చోరీ



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 03) : ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి దూరి ఇంట్లోని నగదు, బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ కేకేనగర్ ఫేస్ 2 లో బీ 1 లైన్‌లో ఆదివారం రాత్రి దొంగలు ఓ ఇంట్లో దూరి చోరీకి తెగబడ్డారు. ఇంట్లోని రూ.62 వేలు, 50 గ్రాముల బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. ఇంటికి వచ్చి చూసే సరికి ఇంట్లో దొంగలు పడ్డారని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చేగూర్‌లో టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు



నందిగామ, మేజర్ న్యూస్ ( జూన్ 03): నందిగామ మండలం చేగూర్ గ్రామంలోని విత్తన డీలర్ల షాపులను సోమవారం వ్యవసాయశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖల సంయుక్త ఆధ్వర్యంలోని టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రశీదులివ్వాలని, వ్యవసాయశాఖచే ధృవీకరించబడ్డ విత్తనాలనే అమ్మాలని, వాటిని కూడాఎమ్మార్పి కంటే అధికధరలకు విత్తనాలు విక్రయించరాదని, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేసే డీలర్ల పై కఠినచర్యలు తప్పవని షాపుల డీలర్లను హెచ్చరించారు. ఈ తనిఖీలలో మండల వ్యవసాయాధికారి గోపాల్, నాయబ్ తహసీల్దార్ లక్ష్మయ్య, ఎస్.ఐ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల బోనస్ పక్కదారి

- విరాబాద్ ఫారెస్టు కార్యాలయంలో రాజమేలుతున్న అవినీతి అధికారులు..!
- తూనీకాకు కూలీల బోనస్‌ను తన అనుచరుల అకౌంట్‌కు బదిలీ
- అవినీతి ఆరోపణలపై విచారాణ చేపట్టిన విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్
- దీనికి ప్రధాన సూత్రధారి రేంజ్ ఆఫీసర్ అంటూ ఆరోపణలు..!

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జూన్ 03)፡ ఎట్టకేలకు వికారాబాద్ ఫారెస్టు కార్యాలయంలో ఉన్న అవినీతి అధికారులు చిక్కులో పడ్డారు. ఆ కార్యాలయం లో ఎన్నో ఏళ్లుగా అవినీతికి పాల్పడుతున్న అధికారులకు తెర పడినట్లు తెలుస్తుంది. వివరాలలోకి వెళితే... 2017 నుండి ఫారెస్టు శాఖ కాంట్రాక్టు పద్దతిన కూలీలతో తూనీకాకు తెంపిస్తుంది. అయితే వికారాబాద్ జిల్లాలో మొత్తం 8 క్లస్టర్‌గా విబజించి కాంట్రాక్టర్లు తెంపిన తూనీకాకును సేకరించి ఫారెస్టు శాఖకు పంపిస్తుంది. 2017-18 సంవత్సరంలో తూనీకాకుకు ఫారెస్టు శాఖకు అధిక లాభాలు రావడంతో ఉన్నత అధికారులకు తూనీకాకు తెంపిన కూలీలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. అందులో కూలీల వివరాలను తెలుపాలని ప్రధాన కార్యాలయం నుండి ఆదేశాలు వచ్చాయి. ఇదే అదునుగా చూసుకొని వికారాబా జిల్లా పారెస్టు కార్యాలయంలో కొందరు అధికారులు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సరైన కూలీల వివరాలను ఇవ్వకుండా ఫారెస్టు కార్యాలయంలో పని చేసే సిబ్బంది బ్యాంక్ వివరాలు, తమ అనుచరుల వివరాలు ఇచ్చారు. దీంతో బోనస్ డబ్బులు గొట్టిముక్కులకు చెందిన ఇద్దరు వ్యక్తుల అకౌంట్‌లో 7.05 లక్షలు, ఇతర క్లస్టర్‌ల డబ్బులు కూడా నకిలీ కూలీల వ్యక్తుల అకౌంట్‌లో జమ కావడంతో లక్షల రూపాయలు ఫారెస్టు అధికారులు వాటాల పద్ధతిన పంచుకున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అందులో ప్రధానంగా ఇద్దరు (రేంజ్ ఆఫీస్) అధికారులతో పాటు ఒక కంప్యూటర్ ఆపరేట్‌లు ప్రధాన పాత్ర ఉన్నట్లు ఆరోపణలున్నాయి.



జిల్లా ఫారెస్టు కార్యాలయం



**అధికారులు అవినీతికి పాల్పడింది వాస్తవమే : విజిలెన్స్ డిఎఫ్ఓ రాజశేఖర్**

వికారాబాద్ జిల్లా ఫారెస్టు కార్యాలయంలో అసలైన కూలీలకు ఇచ్చే తూనీకాకు బోనస్ డబ్బులు ఇతర వ్యక్తులకు బదిలీ చేసి అధికారులు అవినీతికి పాల్పడిన విషయం వాస్తవమే. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 8 క్లస్టర్‌లు ఉండగా కొన్ని క్లస్టర్‌లలో బోనస్ డబ్బులు కూలీలకు కాకుండా ఫారెస్టు అధికారుల సిబ్బందికి, వారి బందువులకు లక్షల రూపాయలు బదిలీలు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే మొత్తం ఎంత డబ్బు ఇతర వ్యక్తులకు వెల్లింది, ఎంత అవినీతి జరిగింది, ఇందులో ప్రధాన పాత్ర ఎవరిదనేది పూర్తి విచారణ తరువాత తెలుపడం జరుగుతుంది.

# పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 3): నిరుపేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎం రేవంత్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఆయన చెక్కులు అందించారు. కొడంగల్ మండలంలోని బుల్కాపూర్‌కు చెందిన అనిశమ్మ కుటుంబ సభ్యులకు రూ.2,80,000, కొత్తపల్లి మండలం నిడ్జింతకు చెందిన భీంరెడ్డి కుటుంబ సభ్యులకు రూ.1,30,000, కోస్గి పట్టణానికి చెందిన ఇమ్రాన్ బావమరిది షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులకు రూ.1,15,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

## డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 03)፡ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో బోడ వెంకటయ్య అనారోగ్యంతో మరణించారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న భీంరెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులులాలు, లక్ష్మయ్య, నర్సింలు, వెంకటయ్య, రాములు, రాంచెంద్రయ్య, రాములు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే

## కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 3): తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌ను దేశంలోనే నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్ది ఎన్నో ఐటీ కంపెనీలు తీసుకురావడం జరిగిందన్నారు. సమైక్య ఆంధ్ర పాలనలో తెలంగాణ అంటేనే అణచివేతకు గురి చేసే వాళ్లని, అలాంటి సమయంలో కేసీఆర్ తెలంగాణలో ప్రతీ ఒక్కరిని కలుపుకొని బాధ్యత తన భుజాలపై వేసుకొని ఉద్యమాన్ని నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలం చెందిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఏం పనులు చేశారో అవే చేసేందుకు చేత కాకపోతే కొత్తగా ఏం చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ.సలీం, చాంద్‌పాష, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎరన్‌పల్లి శ్రీనివాస్, భీములు, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయాలి

- జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ సమావేశంలో..
- జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా: రఘునాథ స్వామి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,03):జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి.రఘు నాథ స్వామి జిల్లా టాస్క్ పోర్స్ సమావేశంలో అన్నారు. సోమవారం జిల్లా సమన్వయ కమిటీ(టాస్క్ ఫోర్స్) సమావేశం కీసర డివిసన్, మల్కాజిగిరి డివిసన్ ల జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డా.ఎన్. నారాయణ రావు, గీత ప్రసాద్,డా.చంద్ర కళ, ప్రోగ్రాం అధికారి ఎంసిఎచ్‌లతో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం...విద్యా శాఖ,లైన్ డిపార్ట్మెంట్ ల పాత్ర లు వారి భాద్యతలు,అలాగే నిర్మూలన మాత్రల పంపిణీ నిర్వహణపై,అవగాహన అమలు తీరుపై ప్రణాళిక,సమన్వయం,రిపోర్టింగ్ మేకానిజం పై, మాత్రలు పంపిణీ చేసే విధానం లో సవాళ్లు,పరిష్కారం పై డాక్టర్: సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి లతో వివిధ లైన్ డిపార్ట్మెంట్ ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

# దోమలో ఘనంగా నరసింహ స్వామి కళ్యాణం



హోమంలో పాల్గొన్న రాజిరెడ్డి దంపతులు

దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 03)፡ పరిగి రోడ్ ఎస్ జీ ఫంక్షన్ హాల్ సమీపంలో ని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం ఆలయంలో ప్రతి సమత్సరం వైశాఖ మాసంలో నిర్వహించే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం అంగరంగ వైబావంగ జరిగిందని దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ఊరేగింపు అనంతరం సోమవారం ఉదయం నుండే స్వామి వారికి అభిషేకం హోమం నవగ్రహ గణపతి పూజలు మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం పలు గ్రామాల సమక్షంలో చూడ ముచ్చటగా జరిగింది. కళ్యాణ గట్టం లో సర్పంచ్ కె.రాజిరెడ్డి దంపతులు స్వామి వారి తరుపున పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు హన్మంతు దంపతులు మాలి గోపాల్ రెడ్డి, శ్రీ వార్ల రాములు, దంపతులు పాల్గొనగా ఈ ఉత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి.ఎంపీటీసీ అనిత,మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, పలు పార్టీల నాయకులు పెద్ద యెత్తున మహిళ మనులు లు తదితరులు పాల్గొన్నారు. పల్లకి సేవ అనంతరం బోజన కార్యక్రమాలు జరిపి కార్య క్రమ నిర్వహణకు ఎక్కువ ఆర్థిక సహయం చేసిన వారిని శాలువలతొ సన్మానం చేశారు.

# ప్రశాంతంగా పది సప్లమెంటరీ పరీక్షలు



పరీక్షలు రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 03)፡ కుల్కచర్ల మండలంలో పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తొలిరోజు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి కుల్కచర్ల మండలానికి జడ్పిహెచ్ఎస్ బాయ్స్, గర్ల్స్ స్కూలో రెండు సెంటర్లను కేటాయించారు. ఉదయం 9 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు చక్కని వాతావరణంలో పరీక్షలు రాయడానికి అధికారులు ఏర్పాటు చేశారు. రెండు పరీక్ష కేంద్రాలలో 88 మందికి 6గురు విద్యార్థులు గైరాజ్వర్ అయినట్లు మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ తెలిపారు.

## ఘనంగా వీఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 30వ వార్షికోత్సవ వేడుకలు



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 03) : చిన్నారులు శారీరక, మానసిక ధృఢత్వం సాధించి, చదువులోనూ విశేషంగా రాణించాలని ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు సుమన్ పేర్కొన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వీఎన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 30వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. మలేషియా, గోవాలో జరిగిన ప్రపంచ కరాటే ఛాంపియన్షిప్ లో పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.అదే విధంగా వీఎన్ అకాడమీ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుమన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా దిగ్విజయంగా అకాడమిని నిర్వహించి వందలాదిమంది చిన్నారులకు ధైర్యం, ఆత్మ విశ్వాసాన్ని, శారీరక దృఢత్వం అందించినందుకు సంస్థ అధిపతి నరేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. కరాటే శిక్షణ ద్వారా జీవితంలో ఎటువంటి సమస్యనైనా తట్టుకొనే శక్తి చిన్నారులకు వస్తుందన్నారు. అలాగే మన విద్యార్థులు బంగారు, సిల్వర్‌తో పాటు ఇతర పథకాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, ఆటలతో పాటు, చదువులోనూ ఉన్నతస్థానంలో ఉండాలని సూచించారు. శారీరక, మానసిక ధృడత్వానికి కరాటే దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఎన్ అకాడమీ చైర్మన్ నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, జొన్నాడ వెంకటరెడ్డి, సీనియర్ మాస్టర్లు ఎం.నర్సింగ్, కె.గణేష్, కె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని మాజీ ఎంపీ మల్లు రవికి వినతి




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 03 )ఆమనగల్ పట్టణంలోని హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి కిరువైపులా ప్రభుత్వ ఖాళీ స్థలంలో తమకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ చిరు వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వసుపుల జంగయ్య ఆధ్వర్యంలో .నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులకు నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సహకరించాలని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని వారుసూచించారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికిసహకరించాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఈఓ వెంకట్ రెడ్డి నేతృత్వంలో బడిబాట కమిటీ ఏర్పాటు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 03):మండల ప్రజా పరిషత్ ఇబ్రహీంపట్నం కార్యాలయంలో మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి నేతత్వంలో మండల స్థాయి బడిబాట కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి సంబంధించి సమన్వయ సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో సిడిపిఓ శ్రీమతి శాంతశ్రీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేందర్, సి ఆర్ పి స్, కార్మిక శాఖ అధికారి ఆంజనేయులు భాగస్వాములై తదుపరి కార్యాచరణాన్ని నిర్ణయించుటకు సోమవారం రోజున సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

## పాలమూరులో 30వేల పైచిలుకు మెజార్టీతో డి.కె అరుణమ్మ విజయం ఖాయం

### -బిజెపి సీనియర్ నాయకులు మల్ రెడ్డి మహేందర్ రెడ్డి



కొత్తూర్, మేజర్ న్యూస్ ( జూన్ 03): మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం ఎన్నికలో బిజెపి అభ్యర్థిని డి.కె అరుణమ్మ 30వేల ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని కొత్తూర్ మండల బిజెపి సీనియర్ నేత మల్ రెడ్డి మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలంతా గతంలో డి.కె. అరుణమ్మ మంత్రిగా, శాసనసభ్యురాలిగా చేసిన అభివృద్ధితో పాటు కేంద్రంలో ప్రధాని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి కి మద్దతిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండల కేంద్రంలో సోమవారం మహేందర్ రెడ్డి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మంగళవారం వెలువడనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మహబూబ్ నగర్ స్థానం బిజెపి కైవసం కానున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కట్ట మరమ్మత్తులు చేపట్టేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

### మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 03 )ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆమనగల్ పట్టణంలోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిండిపోయి పొంగిపొర్లుతున్నాయి విషయం తెలుసుకున్న ఆమనగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లతో కలిసి పట్టణంలోని పలు వార్డులలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా సురసముద్రం చెరువు సమీపంలో ఉన్న వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిండుకుపోవడంతో మున్సిపల్ కార్మికుల చేత శుభ్రం చేయించారు. అదేవిధంగా రాత్రి కురిసిన భారీ వర్షానికి సురసముద్రం చెరువు కట్ట కొంత భాగం ధ్వంసం అయింది.. ఈ సందర్భంగా మైనర్ ఇరిగేషన్ ఏఈ తిరుపతయ్య తో కలిసి సురసముద్రం చెరువును పరిశీలించారు. అనంతరం వెంటనే కట్టమరమ్మత్తులు చేయించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆమె వెంట కౌన్సిలర్ విజయకృష్ణ, గోరటి జ్యోతి నరసింహ ఉన్నారు.

## పట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 03) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నె అరవింద్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు 3 రోజులుగా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి రోజు గన్ పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అమరజ్యోతి వరకు కవాత్తు నిర్వహించడం జరిగిందన్నారు. రెండవ రోజు తెలంగాణ భవన్ లో జాతీయ జెండాను, పార్టీ జెండాలను ఎగురవేయడం జరిగిందన్నారు. మూడవ రోజు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మూడు రోజుల పండుగకు సహకరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజు, శేకర్ గౌడ్, వినయ్, సంపత్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు

# ఇది రోడ్డా... పర్మిట్ రూమా...

- రోడ్డును పర్మిట్ రూమ్ చేసిన రేణుక వైన్స్
- ఇబ్బందులు పడుతున్న వాహన దారులు
- పట్టించుకోని మున్సిపల్, ఎక్సైజ్ అధికారులు





శంకర్పల్లి మేజర్ న్యూస్( జూన్ 3)..... శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని ఒక వైన్స్ ఏకంగా రోడ్డును పర్మిట్ రూంలా వాడుతున్నారు. శంకరపల్లి లోని రేణుక వైన్స్ వారు తమ ముందు గల రోడ్డును మందు బాబులకు పర్మిట్ రూంలా వాడుతున్నారు. వైన్స్ ముందు కాలనీలోకి వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా వైన్స్ ఇళ్ల మధ్య ఉండడంతో చుట్టుప్రక్కల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆ రోడ్డుపై రావాలంటే చాలా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్‌కు పర్మిట్ రూం ఉన్న, రోడ్డుపైనే మందుబాబులు ఎక్కడపడితే అక్కడ కూర్చొని తాగుతుండడంతో రోడ్డు పర్మిట్ రూమ్ ని తలపిస్తుంది. ఇప్పటికైనా వెంటనే మున్సిపల్, ఎక్సైజ్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుచున్నారు.

## రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 03) : తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2008-09 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఒక చోటుకు చేరి గత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.15 సంవత్సరంల తర్వాత ఒకరినొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చదువు చెప్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, బొకేలు అందజేశారు. అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి, ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేరెజమ్మా, విక్టోరియా, హేమలత, భారతి, అంబిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ.5వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్ న్యూస్ ( జూన్ 03): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఢిల్లీ శ్రీను గతకొంత కాలంగా అనారోగ్యంతో బాద పడుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్.పి.టి.సి , రంగారెడ్డి జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి శ్రీను మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి తన కుమారుడి స్మారకార్థం ఏర్పాటుచేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ 2వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్ నాయకులు లాయక్ అలీ ,మహేష్ ,యాదయ్య ,వెంకటేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రోడ్డా ...చెరువా...

**-ఫతేపూర్ ఫ్లైఓవర్ వద్ద చెరువును తలపిస్తున్న రోడ్డు....**
**- రోడ్డు గుంతలమయం అయిన పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు....**
**- ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది...?**




శంకర్పల్లి మేజర్ న్యూస్( జూన్ 3)శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు గుంతల మయంగా ఏర్పడింది. రోడ్డు గుంతలు కావడంతో వర్షాలు పడినప్పుడు అందులో నీళ్లు నిండి చెరువుల ఏర్పడుతుంది. రోడ్డు పూర్తిగా పాడవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి అధికారులు మాత్రం రోడ్డు మరమ్మత్తుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు. ప్రతినిత్యం వర్షాలు పడినప్పుడు ప్రయాణికులు ఎంత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వివరిస్తున్నారు. ఇది అధికారుల లోపమా...... ప్రభుత్వం నిర్లక్ష్యమా? గతంలో కూడా ఇక్కడ ఎన్నో ప్రమాదాలు జరిగిన అధికారులు ఎందుకు మొద్దు నిద్ర వేయడం లేదని ప్రజలు ఆగ్రహం



వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి..... మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్.....ఫతేపూర్ బ్రిడ్జ్ వద్ద గుంతలుగా ఏర్పడిన రోడ్డును వెంటనే ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేయాలని చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. గతంలో ఇక్కడ ప్రమాదాలు కూడా జరగాయని, తాము ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు. అసలు ఆర్ అండ్ బి అధికారులు విధులు నిర్వహిస్తున్నారా... లేదా అని ఆమె ప్రశ్నించారు. శంకర్పల్లి చౌరస్తా నుండి ఫతేపూర్ బ్రిడ్జి వరకు రోడ్డు కూడా వెంటనే పనులు ప్రారంభించాలని ఆమె అన్నారు.ప్రమాదాలు జరగకుండా అధికారులు వెంటనే రోడ్డు మరమత్తులు చేయాలి బిజెపి పార్టీ మున్సిపల్ ఇన్చార్జి వాసుదేవ్ఆర్ అండ్ బి అధికారులు ప్రజలు ప్రమాదాలకు గురవకుండా వెంటనే మరమ్మతులు కొనసాగించాలని బిజెపి పార్టీ మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ అన్నారు. గతంలో ఇక్కడ ప్రమాదాలు కూడా జరగాయని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటివి జరుగుతున్నాయని అన్నారు. శంకర్పల్లి చౌరస్తా నుండి ఫతేపూర్ బ్రిడ్జ్ వరకు శిలాఫలకం వేసి నాలుగు సంవత్సరాలు అయినా రోడ్డు మాత్రం ప్రారంభించడం లేదని తెలిపారు.

# స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన బంగ్లా యాదయ్య గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 03)ః
దోమ మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి బంగ్లా యాదయ్య గౌడ్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మీ సేవలు వికారాబాద్ జిల్లాలో మరువలేనివి అన్నారు. ఇలాగే మరిన్ని సేవలు జిల్లా ప్రజలకు అందించాలని అన్నారు.

# అధునాతన 'మెన్ ఆఫ్ ప్లాటినం'



హైదరాబాద్, మేజర్ న్యూస్ క్రికెట్ సీజన్ ప్రారంభమైంది. యువతీ యువకులు ఇక ఆ ఫీవర్లోనే ఉంటారు. ఇష్టమైన జట్టుని, ఇష్టమైన ఆటగాడిని సపోర్ట్ చేస్తూ ఆనందిస్తారు. ఇలా ఇష్టమైన జట్టును ఉత్సాహపరుస్తున్నప్పుడు.. 'మెన్ ఆఫ్ ప్లాటినం'తో మీ గేమ్ డే రూపాన్ని అప్‌గ్రేడ్ చేయండి. ప్రపంచంలో అత్యంత విలువైన, అరుదైన లోహాలలో ఇది ఒకటి. ఇది నిజంగా ఎవరికైనా ప్రత్యేకమైన ఎంపిక అవుతుంది.మీరు గ్యాలరీలోని స్టాండ్ నుంచి ఉత్సాహంగా మాట్లాడుతున్నా.. స్నేహితులతో కలిసి గేమ్‌ని వీక్షించినా.. మీ సమీపంలోని స్పోర్ట్స్ బార్‌లో మ్యాచ్‌ని స్క్రీనింగ్‌లో చూసినా.. ప్లాటినం ఆభరణాలు అధునాతనతను అందిస్తాయి. చైన్‌లు, బోల్డ్ రిస్ట్‌వేర్ నుంచి రింగ్‌ల వరకు, ప్లాటినం జ్యువెలరీ మీ రూపాన్ని ఆధునిక సొగసుతో, తక్కువ ఆకర్షణతో నిలబెడతాయి.మెన్ ఆఫ్ ప్లాటినం తాజా సేకరణ పురుషుల ఆభరణాలలో ట్రెండ్ కు అనుగుణంగా నెక్‌వేర్, రిస్ట్‌వేర్, రింగ్‌లలో వివిధ రకాలను అందిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. ప్రతి డిజైన్ వివిధ రకాల డ్రెస్సులతో జత చేయవచ్చు. ప్లాటినం స్వాభావిక లక్షణాలకు అనుగుణంగా, సేకరణలో క్లీన్, బోల్డ్ లైన్‌లు, చిహ్నాలు, అలంకారాలతో ఏరోడైనమిక్ అంశాలు ఉన్నాయి.

ప్లాటినం సహజమైన తెలుపు రంగు ఏ వస్త్రధారణకు అయినా సరిపోతుంది. ఈ ఆభరణాలు ధరించడం అంటే గేమ్ రోజున క్రికెట్ పట్ల మీకున్న అభిరుచిని, శైలిని ప్రతిబింబిస్తూ ఉంటుంది. 'మెన్ ఆఫ్ ప్లాటినం' తాజా సేకరణ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంది. ఈ క్రికెట్ సీజన్‌లో మీకు ఇష్టమైన జట్టు కోసం మీరు ఉత్సాహపరిచేటప్పుడు కచ్చితంగా మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే కొన్ని ఉన్నాయి.

అధునాతన ప్లాటినం రిస్ట్‌వేర్

మెన్ ఆఫ్ ప్లాటినంతో మీ గేమ్-డేను ప్రత్యేకంగా చేసుకోండి. ప్లాటినం రిస్ట్‌వేర్ మీ స్టైల్‌ను ఎలివేట్ చేస్తుంది. ఇది ఆధునిక సొగసును ఆకర్షణీయమైన శ్రేణిని కలిగి ఉంటుంది. ఇది బోల్డ్, ఆకర్షణ, సొగసైన కఫ్ బ్రాస్‌లెట్‌లు, అధునాతనతను ప్రతిబింబించే చైన్-లింక్డ్ బ్రాస్‌లెట్‌లు, ప్రత్యేక డిజైన్‌లు, ఆకర్షణీయమైన అలంకరణలతో అలంకరించబడిన కడాస్ ఉన్నాయి.

అధునిక ప్లాటినం చైన్స్ ఈ అద్భుతమైన మెన్ ఆఫ్ ప్లాటినం సేకరణ.. ప్లాటినం చెయిన్‌లు బోల్డ్‌గా ఉన్నాయి. క్లీన్ లైన్‌లతో కూడిన మినిమలిస్ట్ చైన్‌ను ఎంచుకున్నా, రోజ్ గోల్డ్ సూచనలు ఉన్న రెండు-టోన్‌ల ఉన్న దానిని ఎంచుకున్నా, ఈ చైన్‌లను మీ జెర్సీలు, పోలో టీలు, డెనిమ్‌లతో ధరించండి. మ్యాచ్ డే ఫ్యాషన్ గేమ్‌కు వెళ్లడం ఖాయం.ప్లాటినం రింగ్స్ - ప్రెసిషన్ క్రాఫ్టెడ్

మెన్ ఆఫ్ ప్లాటినం తాజా సేకరణతో అద్భుతంగా రూపొందించిన రింగ్‌లు ఎంతో స్టైల్ గా ఉంటాయి. ఈ రింగ్స్ ప్రత్యేక వ్యక్తిత్వానికి సరిపోయే విధంగా ఉంటాయి. అందరిని ఆకర్షించే భారీ రింగ్‌లు కలవు. కచ్చితమైన నైపుణ్యంతో అలంకరించిన సిగ్నెట్ రింగ్‌ల క్లాసిక్ సొబగులను ఎంచుకోండి.

విభిన్నంగా ఉండటానికి ధైర్యం చేసే వారి కోసం రంగుల ఎనామెల్‌తో కూడిన రింగ్‌లు కూడా ఉన్నాయి. ఇవి మీ రూపానికి రంగుల పాప్, అవాంట్-గార్డ్ స్టైల్ టచ్‌ను అందిస్తుంది. ఇష్టమైన జట్టు జెర్సీకి సరిపోయే రంగుల రింగ్‌ని ఎంచుకోవడం ద్వారా ఐపీఎల్ గేమ్-డే ఫ్యాషన్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లండి. మెన్ ఆఫ్ ప్లాటినం రింగ్ కలెక్షన్‌తో.. మీరు ఉత్సాహంగా ఉన్నా, స్నేహితులతో వేడుకలు జరుపుకుంటున్నా మీ వ్యక్తిత్వాన్ని అప్రయత్నంగా వ్యక్తపరచవచ్చు.దయచేసి మరింత సమాచారం కోసం సందర్శించండి

https://menofplatinum.com/

ప్లాటినమ్ గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) గురించి

ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) అనేది గ్లోబల్ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను ప్లాటినమ్‌కు కొత్త డిమాండ్ మూలంగా అభివృద్ధి చేయాలనే దృష్టితో మార్కెటింగ్ సంస్థ. ఇది 1975లో చైనా, భారతదేశం, జపాన్, యూఎస్ఏ నాలుగు కీలకమైన ఆభరణాల మార్కెట్‌లలో వినియోగదారులు, వాణిజ్య ముఖ కార్యక్రమాల ద్వారా ప్రపంచ ప్లాటినం ఆభరణాల మార్కెట్‌ను పెంచడానికి అంకితమైన ప్రత్యేక బృందాలతో రూపొందించబడింది. అప్పటి నుంచి ఆభరణాల అభివృద్ధి ఫలితాలను అందించడంలో బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రదర్శించింది. వివిధ కార్యక్రమాల ద్వారా, నేరుగా వినియోగదారులకు, ఆభరణాల రిటైలర్లు, తయారీదారుల సహకారంతో పీజీఐ మొదట ఆభరణాలలో ప్లాటినం కోసం అవకాశాలను గుర్తించడం ద్వారా వినియోగదారుల ఔన్స్ డిమాండ్‌ను సృష్టిస్తుంది, ఆపై వాటిని భాగస్వాములతో అభివృద్ధి చేస్తుంది. ఇది ఆభరణాలలో ప్లాటినం పట్ల శాశ్వతమైన నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీజీఐ వినియోగదారుల మార్కెటింగ్ విద్యా కార్యక్రమాలు చక్కటి ఆభరణాలకు విలువైన మెటల్‌గా ప్లాటినం ప్రత్యేక లక్షణాల పట్ల అవగాహన, ప్రశంసలను పెంపొందించడంపై దృష్టి సారించాయి. చైనా, జపాన్‌లోని నాలుగు ప్రధాన ప్లాటినం ఆభరణాల మార్కెట్‌లలో విస్తృతమైన మార్కెటింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సహకార భాగస్వాములతో ప్రపంచవ్యాప్తంగా పీజీఐ పనిచేస్తుంది. యూఎస్ఏ, భారతదేశం ఈ మార్కెట్లు వ్యూహాత్మక ప్రణాళిక, మార్కెటింగ్, రిటైల్, డిజైన్, వ్యాపార అభివృద్ధిలో నిపుణులతో సిబ్బందిని కలిగి ఉంటాయి.పీజీఐకి దక్షిణాఫ్రికాలోని ప్రముఖ ప్లాటినం నిర్మాతలు, ఆభరణాల పరిశ్రమతో సహ నిధుల కార్యక్రమాల ద్వారా నిధులు సమకూరుస్తారు.స్వచ్ఛత హామీ కార్యక్రమం పీజీఐ తన ప్రోగ్రామ్ కింద ప్లాటినం స్వచ్ఛతను నిర్ధారించడానికి ఒక బలమైన ఆడిట్ ప్రోగ్రామ్‌ను అమలు చేయడానికి టీయూవీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. టీయూవీ దేశం మొట్టమొదటి ధృవీకరణ సంస్థలలో ఒకటి. భారతదేశంలో నాణ్యత విప్లవంతో దగ్గరి సంబంధం కలిగి ఉంది. ప్లాటినమ్ గిల్డ్ ఇండియా నాణ్యత హామీ కార్యక్రమం కింద, ప్రతి ఒక్క ఆభరణం 95 శాతం వరకు స్వచ్ఛతను కలిగి ఉంటుంది.

# పాంబండ రామలింగేశ్వర సన్నిధిలో పరిగి సివిల్ కోర్టు న్యాయమూర్తి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సివిల్ కోర్టు న్యాయమూర్తి శిల్ప

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 03)ః
కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో కొలువైన పవిత్రపుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామిని పరిగి సివిల్ కోర్టు న్యాయమూర్తి శిల్ప కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆహ్లాదకరమైన వాతావరణంలో రామలింగేశ్వర్ ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాడుశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాప్ టాప్‌లు, సెల్ ఫోన్లు చోరీ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 03) : ఓ ప్రైవేట్ హాస్టల్ లోకి గుర్తుతెలియని దొంగలు చొరబడి 6 ల్యాప్ టాప్‌లు, 2 సెల్ ఫోన్‌లను ఎత్తుకెళ్లిన ఘటన పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిదింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం..పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లోని అలేఖ్య బాలుర హాస్టల్‌లో శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన యు.హరిష్ రెడ్డి, టి.సాయికిరణ్, పి.రవీంద్ర నాయక్, పి.విష్ణువర్ధన్, ఇన్ఫోసిస్ ఉద్యోగి పి.మారుతీలు ఉంటున్నారు. గత నెల 30న రాత్రి 11 గంటల సమయంలో చదువుకున్న తర్వాత ల్యాబ్ టాప్‌లు, సెల్ ఫోన్‌లను పక్కన పెట్టి డోర్ దగ్గరికి వేసి పడుకున్నారు. ఉదయం లేచి చూసేసరికి 6 ల్యాప్ టాపులు, 2 సెల్ ఫోన్లు కనిపించలేదు. చుట్టుపక్కల వారిని, తెలిసిన వారి వద్ద ఆరా తీసిన ఆచూకి లభించపోవడంతో పోచారం ఐటీసీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు 632 మంది సిబ్బంది కేటాయింపు

● రెండో విడత ర్యాండ మైజేషన్ పూర్తి

● ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 03)ః నేడు జరుగనున్న మల్కాజి గిరి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి 632 మంది సిబ్బందిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతం పోట్రూ అన్నారు.సోమవారం ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్: ఎం ఎస్ ప్రియాంక శుక్లా, దిలీప్ ధ్యాన్ దేవ్,నిరంకర్ సింగ్, మన్ జూర్ అహ్మద్ ఖాద్రి,జిల్లా ఎన్నికల అధికారి గౌతం పర్యవేక్షణలో ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు.

జిల్లా కలెక్టరేట్‌లోని వి. సి హాల్‌లో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గనికి సంబందించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఏన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ అన్ లైన్ లో కౌంటింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్, ఎల్ బి నగర్,కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం టేబుల్స్ 158, కౌంటింగ్ సూపర్ వైజర్ 158, కౌంటింగ్ అసిస్టెంట్స్ 158, మైక్రోఅబ్జర్వర్స్ 158, ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతం తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ కుర్రశివకుమార్ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 03)ః వర్షా కాలం నేపథ్యంలో బల్దియా పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తతతో, సమన్వయంతో సేవలందించాలని పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సూచించారు. మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్తో కలిసి పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్, విద్యుత్, జలమండలి, రెవెన్యూ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. వర్షా కాలం ముంచుకొస్తూ వానలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్ళేందుకు మ్యాన్ హోల్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులకు సూచిస్తూ ఇందుకు కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కోరారు. వర్షాలు, ఈదురు గాలులతో కరెంట్ సరఫరాలో అంతరాయం లేకుండా అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విదంగా తాగు నీరు రోజు విడిచి రోజు సరఫరా అయ్యేలా అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. వీటితో పాటు భారీ వ్యయంతో చేపట్టిన ఎస్ఎన్డీపీ స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు, పీర్జాదిగూడ–పర్వతాపూర్ రహదారి విస్తరణ పనుల మందగమనంపై కార్పొరేటర్లు ఆందోళన వ్యక్తం చేయగా త్వరలో పనులు కొనసాగి పూర్తయ్యే విదంగా కృషి చేస్తానని డిప్యూటీ మేయర్ తెలిపారు.



# ఎమ్మార్పీ ధరలకు విత్తనాలు అమ్మాలి

● పత్తి విత్తనాల కొరత రానివ్వదు ● ఫర్టిలైజర్ పరిశీలించిన తాండూర్ డివిజన్ ఏడిఏ రుద్రమూర్తి



విత్తనాలను పరిశీలిస్తున్న తాండూర్ డివిజన్ ఏడిఏ రుద్రమూర్తి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 03)ః

తాండూర్ ప్రాంతంలో పత్తి విత్తనాల కొరత రాణి వద్దని, ఎమ్మార్పీ ధరలకే విత్తనాలను ఎరువులను, రైతులకు అమ్మాలని వ్యవసాయ శాఖ తాండూర్ డివిజన్ ఏడిఏ రుద్రమూర్తి పేర్కొన్నారు తాండూరు పట్టణంలోని, రాజు సేల్స్ రవిరాజ్,నందిని,కావేరి, హనుమాన్ మన గ్రోమోర్, అన్నదాత ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకే విత్తనాలను విక్రయించాలని సూచించారు తాండూరు డివిజన్ పరిధిలోని యాలాల్ బషీరాబాద్ పెదేమోల్ తాండూర్ తాండూర్ మండల పరిధిలో, 44000 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు, ఇందుకు సంబంధించిన ఒక్క లక్ష12,000 పత్తి విత్తనాలు ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు ఫర్టిలైజర్, పెస్టిసైడ్ డీలరు రైతులకు నకిలీ విత్తనాలను అమ్మ వద్దని హెచ్చరించారు రైతులకు లూజు విత్తనాలు అమ్మిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడానికి ఉన్నత అధికారులకు నివేదిక అందిస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సాహాల్లో భాగంగా అన్నదానం విశేషం

● మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 03): తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో అనాథలకు అన్నదాన విశేష కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం అనాథలకు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సాహాల్లో భాగంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అభాగ్యులకు తన చేతుల మీదుగా అన్నాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తనిఖీలు ఇలా.. చర్యలు ఎలానో...

● ఎరువులు, విత్తనాల షాపుల్లో మొక్కుబడిగా తనిఖీలు ● ప్రభుత్వ ఆదేశాలు ఏ మెరకు అమలు అవుతాయో చూడల్సిందే ● డీలర్ల కనుసైగలోనే అధికారుల తనిఖీలు షూరు ● నకిలి విత్తనాలను ఏమెరకు అరికట్టేనో.. ● సీజన్ వచ్చినప్పుడే హడావుడి.. మిగత సమయల్లో కనుమరుగు ● ఇది వ్యవసాయ శాఖ అధికారుల తీరు..



శుక్రవారం తనిఖీలు చేస్తున్న రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు



సోమవారం తనిఖీలు చేస్తున్న పోలీస్, వ్యవసాయ అధికారులు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూన్ 3) : వ్యవసాయ సీజన్ వచ్చినప్పుడే అధికారులు హడావుడి చేసి పర్టిలైజర్ దుఖణాలను తనిఖీ చేస్తున్నారే తప్ప మిగతా సమయాలలో కన్పించకుండా పోతున్నారు. మండల వ్యవసాయ శాఖ పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు బృందాలుగా ఏర్పడి దుకణాలలో తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప పూర్తి స్థాయిలో ఎక్కడ చర్యలు తీసుకోకపోవడం లేదని మండల రైతులు ఆరోపిస్తున్నారు. డీలర్ల కనుసైగలోనే ఎరువులు, విత్తనాల దుకణాలను మొక్కుబడిగా తనిఖీలు చేస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలోపరిశీలించడం లేదని ఆరోపనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఒక వైపు కరీఫ్ సీజన్ ముంచుకొస్తుంటే అధికారులు హడావుడి గా తనిఖీ చేస్తున్నారే తప్ప నకిలి విత్తనాలు, ఎరువులను నియంత్రిం చడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు డీలర్లు విక్రయిస్తుంటే అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నదాతలు వాపోతున్నారు. తనిఖీల సమయం లోనే అధికారులు కన్పిస్తునారనే తప్ప మిగతా సమయాలలో మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో అధిక ధరలకు డీలర్లు క్రయ విక్రయాల చేస్తుంటే అధికారులు మాత్రం బిల్లులు కావాలని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నదాతలు అంటున్నా రు. ఎరువులు విత్తనాల విషయంలో అన్నదాతలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప దాంతో ఎలాంటి లాభం చేకురడం లేదని స్పష్టంగా తెలుస్తుందని అంటున్నారు. డీలర్లు ప్రభుత్వం గుర్తించిన కంపేనీల విత్తనాలను చూపించి దోడ్డి దారిన నకిలి విత్తనాలను విక్రయిస్తుంటే అధికారులు మాత్రం తమకేమి తెలియదంటూ చేతులు దులుపుకోవడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ వ్యవసాయ అధికా రులు అన్నదాతల పక్షాన నిలబడి విత్తనాలు ఎరువులు సకాలంలో నాణ్యమైనవి ఇప్పిస్తే తమకు మేలు చేసినవారు అవుతారే తప్ప ఇలా తనికి చేస్తే తమకేమి ప్రయోజనం ఉంటుందో చెప్పాలని పేర్కోంటున్నారు. అధికారులు తనిఖీల్లో ప్రభుత్వం నిర్ణయించిన కంపెనీల విత్తనాలు మాత్రమే అందుబాటులో పెట్టి తీరా కాలం వచ్చే సరికి డీలర్లు అనుకున్న విత్తనాలనే ఇస్తుండడం సర్వ సాధారణమే అయ్యిందని అన్నదాతలు అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం.. డీలర్లకు వరంగా మారడంతో అన్నదాతలకు మాత్రం శాపంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు డీలర్ల కనుసైగలో కాకుండా రైతుల పక్షాన నిలబడి తనిఖీలు చేస్తే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.